

కొలెపు శివశేఖర్

కొనకంచి లక్ష్మీనరసింహ రావు

# అంతర్గతం

ఏడ్వాలి !

పొగిలి-పొగిలి, కుమిలి-కుమిలి గొంతెత్తి బిగ్గరగా ఏడ్వాలి

వీళ్ళందరికి వినిపించేట్లు గుండెలు బాదుకొని మరీ ఏడ్వాలి. ముక్కు చీదుకుంటూ, జుట్టు పీక్కుంటూ మరీ మరీ ఏడ్వాలి !

అయినా, ఒక్క కన్నీటిబొట్టు జారిపడదేం?

ఆడవాళ్ళ జీవితంలో నవ్వే సందర్భాలకంటే-ఏడ్చే సంఘటనలే ఎక్కువగా ఉంటాయి.

ఇక్కడో సంఘటన జరిగిపోయింది.

ఇది కంపల్సరీ ఏడుపు !

అంచేత-ఇందుమతి ఏడ్వాలి

కానీ ఆమెకు ఏడుపు రావడంలేదు. కనీసం చిన్నటి నీటి పొరలు కూడా ఆమె కన్నుల్లో కన్పించడంలేదు

గుండెలు గండశిలలుగా నిలిచిపోయాయ్. చూపులు శూన్యాన్నే చూస్తున్నాయ్.

ఆ ప్రాంతం రోదనలతో దద్దరిల్లిపోసాగింది. ఆడవాళ్ళు తమ వంతు కార్యక్రమంగా ఏడ్చేస్తున్నారు. మగవాళ్ళు విచారపు మొహాల్ని తగిలించుకొనున్నారు.

ఈ తతంగమంతా—

అక్కడో శవం వుంది.

అందుకని-భర్తపోయిన ఆడది ఏడ్వాలి

కానీ ఇందుమతి ఏడ్వడంలేదు. విషాదాన్ని బలవంతంగా మొహంమీదకు తెచ్చుకొని ఆ శవం పక్కనే కూలబడిపోయింది.

భర్త చనిపోయిన వాస్తవం ఆమె హృదయాన్ని తాకడంలేదు

ఆ వూహే ఆమె మనసును కలగడంలేదు

ప్రేమలోంచే విషాదం పుడుతుంది. విషాదంలోంచే కన్నీరు పుట్టుకొస్తుంది

భార్యగా ఏనాడూ ఇందుమతి అతన్ని ప్రేమించలేదు. ప్రేమించబడే లక్షణాలు అతనిలో లేవనిపించాయి ఆమెకు.

పెళ్ళయిన ఈ ఏడాదిలో—

ఎన్నిసార్లు ఆమెను హింసించాడో- మరెన్నిసార్లు పశువులా ప్రవర్తించాడో చుట్టూవున్న యీ జనానికేం తెల్సు?

తప్పతాగి మీదపడి బట్టలు చింపేసి- ఎదురుతిరిగితే బెల్టుతో గొడ్డును బాదినట్లు బాది-యింకా అతని పశుత్వానికి రుజువులు కావాలంటే, ఇందుమతి వంటిమీద యింకా పచ్చిగావున్న సిగరెట్‌తో కాల్చిన మచ్చలు సాక్ష్యం చెబుతాయ్.

యిన్నాళ్ళకు అదుర్భర నరకంలోంచివిముక్తి లభించినందుకు ఇందుమతి ఆనందంతో ఏడ్వాలా లేక భర్త అనబడే కాల్తీ పోయినందుకు విచారంతో ఏడ్వాలా?

**అలంకారాలు లేకపోతేనేం- ఆమెలో వున్న సహజమైన అందాన్ని ఎవరూ చెరిపివేయలేరు. భర్త చనిపోయినపుడు ఆమె ఏడ్వలేని కారణం గురించి, ముత్తయిదువలు బుగ్గలు నొక్కుకుంటూ వున్నారు.**

ఏది ఏమైనా—

ఇందుమతి ఇప్పుడు ఖచ్చితంగా ఏడ్చితీరాలి. లేకపోతే యీ సమాజం-యీ సమాజంలో వున్న మనుష్యులు ఆమెను వింతగా ఆశ్చర్యంగా చూడరూ!

అందుకే- ఇందుమతి ఏడ్వడానికి ప్రయత్నిస్తోంది కానీ పూర్తిగా విఫలమైపోతోంది.

అప్పుడే వీధి మొదట్లో రిక్షా ఓ ఆగింది. అందులోంచి దిగిందొక బరువైన-ఆకారం. ఆ ఆకారం వంటిమీద బంగారం కట్టుకున్న పట్టుచీర చూడగానే ఆమె చాలా ఖరీదైన ఆడదిలా అగుపడుతోంది ఆమెతోపాటు పదహారేళ్ళ కన్నెపడుచు కూడా దిగబడింది

రిక్షా దిగగానే పట్టుచీర శోకాలుతీస్తూ పరుగున శవం దగ్గరకు వచ్చి- మీదపడి మరికాస్త గొంతు పెంచేసింది.

కన్నెపడుచు శవం దగ్గరకు మెల్లిగా వచ్చి కూర్చొని, ఏడ్వనా-వద్దా అని ఆలోచిస్తూ, చుట్టూవున్న మగవాళ్ళను చూసి సిగ్గుపడిపోయి తాత్కాలికంగా ఏడుపును ఆపుకుంది.

కొత్తచుట్టాలు రాకతో- మరోసారి అన్ని గొంతులు బిగ్గరగా రోదించాయ్

కొన్ని మొహాలు అప్పటికే ఇందుమతి ఏడ్వకపోవడం గమనించి ఆశ్చర్యపోతున్నాయ్-ఓ నిమిషం ఏడుపును ఆపుకొని వింతగా చూస్తున్నాయ్.

ఓ పక్కగా పాడె తయారవుతోంది బంధువులు హితులు వస్తూనే వున్నారు

"మంచివాళ్ళు తొందరగానే పోతారు" ఎవరో అంటున్నారు

చివ్వున తలెత్తి ఆవేపు చూసింది ఇందుమతి. అక్కడున్న గుంపులో ఆమాట అన్నవాళ్ళెవరో తెలీలేదు మెల్లిగా తలవంచుకొని శవంకేసి చూసింది.

తన భర్త మంచివాడా-?

బ్రతికుండగా తనను ఎంతగా పీడించాడో వీళ్ళకేం తెల్సు-?

బయట ప్రపంచంలో ఆయనకెందరో ఆడవాళ్ళు-ప్రతి దానివెంట తిరిగి-తిరిగి...చెడి...రోగాలతో-!

అవి అతన్తోనే అంతంకాక... తన వంట్లోకూడా ఆ క్రిములు పాకి... వళ్ళంతా పచ్చిపుండులా...రోగాలమయం.

డాక్టర్ దగ్గరకు వెళ్తే—

"ఈ రోగాలు తగ్గేంతవరకూ మీరు భర్తతో వుండకూడదు. మీవార్ని కూడా డాక్టర్ దగ్గరకు పంపించండి-ఈ రోగాలు మీ వరకే పరిమితం కావు. మీరు అజాగ్రత్తగా వుంటే మీకు పుట్ట

బాయి పల్లలకు కూడా సంక్రమిస్తాయ్"
డాక్టర్ చెప్పింది
ఎన్నిసార్లు ఆయన్ని దూరంగా వుంచడానికి ప్రయత్నించిందో విన్పించుకుంటేగా - క్రూరంగా... ఘోరంగా మీదపడి-

పైగా "ఎందరి పక్కల్లో పడుకొని-ఈజబ్బులన్నీ తగిలించుకున్నావే" అని వ్యంగ్యం-అసహ్యం-అవమానకరమైన మాటలు-!

అటువంటి ఇతగాడు మంచివాడా—?

ఏడుపులు కిందటిన్యూస్ అవుతున్నాయ్. కొందరు బిగ్గరగా...మరికొందరు బిడియంగా అలా అలా ఏడుస్తూనే వున్నారు

"ఆమె ఏడ్వదేం?" ఎవరో ప్రౌఢ అంది.

"బహుశా! మొగుడు పోయాడనే బాధతో గుండెలు బండబారిపోయాయేమో!" ఎవరో సమాధానం చెప్తున్నారు

కొన్ని గంటలు గడిచాయి

శవాన్ని పాడెమీదకు చేర్చారు.

ఆడవాళ్ళందరూ పాడెచుట్టూ చేరి మరికొంతసేపు రోదించారు

అప్పుడు కూడా ఇందుమతి ఏడ్వలేదు

ఊరేగింపుగా శవం శ్మశానం వెపు కదిలింది

ఒకరిదరు ఆడవాళ్ళు ఓవర్ ఏక్షన్‌తో పాడె వెనకపడి ఏడ్చారు

అయినా కూడా ఇందుమతి ఏడ్వలేదు.

కొన్ని నిముషాల అనంతరం-

శవం కనుమరుగైపోయింది.

అంతవరకూ వీధిలో ఏడ్చినవారంతా-ఇంట్లోకి చేరి మరోసారి తిరిగ్గా ఏడ్వసాగారు

కొన్ని రోజులు గడిచాయి

పుట్టుకతో వచ్చిన పసుపు-కుంకుమల్ని, పెళ్ళినాడు మొగుడు కట్టిన తాళిని ఆచారపు సంప్రదాయాలు అనే ముసుగుతో ఇందుమతిని అందవికారంగా చేసేసిందీ సమాజం!

అలంకారాలు లేకపోతేనేం- ఆమెలో వున్న సహజమైన అందాన్ని ఎవరూ చెరిపివేయలేరు

భర్త చనిపోయినపుడు ఆమె ఏడ్వలేకపోవడానికి కారణం గురించి, ముత్తయిదువలు బుగ్గలు నొక్కుకుంటూ చెవులు కొరుక్కుంటూనే వున్నారు

మరికొన్ని రోజులు దొర్లిపోయాక-

ఇందుమతి పుట్టింటికి వచ్చేసింది

పుట్టి పెరిగిన వూరు- తెల్సిన మనుషులు... ఇక్కడ కూడా సానుభూతి వాక్యాలే- భరించలేకపోయిందామె



ఎవరెవరో వచ్చిపోతున్నారు. కానీ, ఆమె కన్నులు దేనికోసమో నిరీక్షిస్తున్నాయ్. ఆమె హృదయం ఎవరికోసమో ఎదురుచూస్తోంది.

గుండె గోడల్ని గతకాలపు జ్ఞాపకాలు సున్నితంగా తాకుతున్నాయ్ మనసు మూలల్లో మాసిపోయిన మమతలు మళ్ళీ పుడుతున్నాయ్

ఆనాడు చలపతి అన్నాడు-"నివు పెళ్ళి చేసుకోవడం నా కిష్టంలేదు ఇందు"

ఆమె మౌనంగా వుండిపోయింది.

"ఇప్పటికైనా మించిపోయిందిలేదు-వచ్చేయ్. నాతో వచ్చేయ్. ఎక్కడికైనా పెళ్ళి చేసుకుందాం"

"అంటే లేచిపోవడమా"

"తప్పదు ఇందు"

"నాకిష్టంలేదు నేను నీతో వచ్చేస్తే మా కుటుంబ పరువుపోతుంది. మా అమ్మ ఆత్మహత్య చేసుకుంటుంది. నా చెల్లెళ్ళకు పెళ్ళిళ్ళు కావు"

"ఇవన్నీ ఆలోచిస్తే ని జీవితమే సర్వనాశనం అవుతుంది

అయిపోయింది

చలపతి అన్నట్టుగానే తన జీవితం సర్వనాశనం అయిపోయింది ఆనాడు తెగించే ధైర్యంలేక జీవితంతో రాజీపడి, పెళ్ళికి తల వంచింది.

ఫలితంగా తను వంచించబడింది. భర్త అన బడే ఆ రాక్షసుడి చేతిలో నలిగి...నలిగి బ్రతుకంతా కాలి బూడిదయి ఏం మిగిలింది తనకి ?

చలపతి-ఇంకా పెళ్ళి చేసుకోలేదట—ఎవరో చెప్పారు

ఎందుకు చేసుకోలేదు ?

వచ్చిన వారం రోజుల్లో అనేకసార్లు ఎదురింటి వేపు చూసింది ఇంకా చూస్తూనే వుంది ఇందుమతి

కాని చలపతి కనిపించలేదు

ఆ మర్నాడు పెరట్లో బావిలో నీళ్ళు తోడుతుంటే వెనకగా ఏదో అలికిడి- తిరిగి చూసింది ఇందుమతి.

ఎదురుగా చలపతి!

అతడి మొహంలో ఇదివరకటి చిరునవ్వు లేదు ఆమె వేపే తదేకంగా చూస్తున్నాడు

"ఎంత సేపయింది నువ్వొచ్చి' అడిగింది ఇందుమతి.

"ఇప్పుడే-నీకోసం ఇల్లంతా వెదికాను ఇందూ! నిన్ను ఈ పరిస్థితిలో చూస్తానని అనుకోలేదు నేను"

విచారం మబ్బులా ఆమె మొహాన్ని కమ్మేసింది చాలా సేపటివరకూ మాట్లాడలేకపోయిందామె

"సాయంత్రం అలా గుడికి రాకూడదూ"

చిన్నగా తలూపింది

చలపతి వెనుదిరిగిపోయాడు అతన్ని వెనక్కి పిలవాలనిపించింది గంటల తరబడి అతనితో మాట్లాడాలని వున్నా వెళ్ళిపోతున్న అతని వేపు మౌనంగా చూస్తూ నిలబడిపోయింది

కావాలనుకున్నవి ఎప్పుడూ దూరమౌతూనే వుంటాయి. అనుకోనివి ఎన్నో దగ్గరౌతూనే వుంటాయి. కానీ, కోరుకున్నది దగ్గరకు వచ్చినా దాన్ని కాలదన్నితే ?

అప్పట్లో ఇందుమతి చేసిన పొరపాటు కూడా అదే ఈనాడు చలపతి ఎదురైనా ఎందుకోగొంతులోంచి మాటరావడ లేదు.

ఆ సాయంత్రం-

గుడివెనక పక్కగా వున్న కోనేరు దగ్గర కూర్చున్నప్పుడూ అతని కళ్ళలోకి సూటిగాచూడలేకపోయింది ఇందుమతి

"నీకు పెళ్ళయి వెళ్ళిపోయాక నేను దాదాపు పిచ్చివాడ్నయిపోయాను ఇందు- ఈ ఏడాది కాలంలో ఏవేవో వూళ్ళు పిదపడి తిరిగాను. జీవితంలో నువ్వయినా సుఖపడితే చాలనుకున్నాను- కానీ నీపట్ల నా వూహలన్నీ తలక్రిందులైపోయాయ్" అన్నాడు చలపతి

గర్భగుడిలో గంటలు మోగుతున్నాయ్ కోనేటిలో నీరు ప్రశాంతంగా వుంది! లోకంపై మసగ్గా చీకటిపొరలు కమ్ముకుంటున్నాయ్.

"ఇందూ మాట్లాడవేం ?"

ఆమె మెల్లిగా తలెత్తిచూసింది.

చలపతి ఆమె కళ్ళలోకి చూశాడు.

"ఏంమాట్లాడను చలపతీ నా జీవితం యిలాయింతే"

"మరో పెళ్ళి చేసుకోవచ్చుగా ?"

"లేదు- ఆ అవకాశం మరోసారి నాకు లేదు"

"ఎందుకులేదు ?"

ఇందుమతి మాట్లాడలేదు

దీర్ఘంగా నిట్టూర్చాడు చలపతి.

"అది సరే! నీవెందుకు యింకా పెళ్ళిచేసుకోలేదు"

"నీకు తెలీకే అడుగుతున్నావా ?"

అవును ; అతడు ఎందుకు పెళ్ళిచేసుకోలేదో తనకి బాగా తెల్సు- గతంలో అతడు తరుచూ అంటూ వుండేవాడు "జీవితంలో పెళ్ళంటూ చేసుకుంటే నిన్నే చేసుకుంటాను ఇందూ"

"నేను నిన్ను చేసుకోపోతే" అతన్ని ఏడిపించే వుద్దేశంతో ఎన్నోసార్లు ఆమాట అంది తను.

"జీవితాంతం బ్రహ్మచారిగానే వుండిపోతాను" ఆమాటకు అతని గొంతు ఎందుకో బొంగురుపోయేది ఆ వెనువెంటనే కన్నుల్లో సన్నని నీటి పొరలు నిలిచిపోయేవి.

"ఆడపిల్లలా ఎందుకలా ఏడుస్తావ్"

"ఇంకా-నీ నోటివెంట ఆ మాట వినలేను నీవు నాకు కాకుండాపోతే... అదే జరిగితే అసలు నేను బతకలేనేమో"



## అర్థం కావడం లే....


ప్రఖ్యాత హాస్యనటుడు ఛార్లీచాప్లిన్. ఓ రోజు షికారుకెళుతూ కుడికాలికో రకం బూటు, ఎడమకాలికి మరో రకం బూటు వేసుకున్నాడు తొందరలో.

"ఇదేమిటి ఇలా రెండు రకాల బూట్లు వేసుకున్నారు?" అడిగాడో మిత్రుడు దారిలో కలిసి

"అవును బ్రదర్! నాకూ అర్థం కావడం లేదు. ఇలాంటిదే ఇంకో బూట్లజత మా ఇంట్లో వుంది" అన్నాడు చాప్లిన్.

-జి.ఎస్. శర్మ (అమలాపురం)

మరుపు -రామకృష్ణ





## అద్దెకి

"మీ ఇంట్లో గది అద్దెకిస్తారా?" అడిగాడు ఆనంద్ పరంధామయ్యని.

"నువు బ్రహ్మచారివా?" అడిగాడు పరంధామయ్య.

"అవునండి" అన్నాడు ఆనంద్.

"అయితే అద్దె మూడు వందలు"

"అబ్బా ఒక్క గదికి అంత అద్దా!"

"అద్దె యాభయి రూపాయలే; కానీ నిన్ను కనిపెట్టడానికో మనిషి కావాలిగా...నాకు ముగ్గురు ఆడపిల్లలున్నారు" అన్నాడు పరంధామయ్య.

-కె. సుజాత (భువనగిరి)

అతడు ఎంతగా తనని ప్రేమిస్తున్నాడో వూహించుకోగలదు. మొదటి అనుభవం ఏదయినా సరే జీవితాంతం గుర్తుండిపోతుందేమో.

చలపతి మొదటిసారిగా తనని కౌగిలించుకున్నప్పుడు-ఆ అనుభూతి-ఆ స్పందన...శరీరం నిలువెల్లా వణికి...నరాలు తీవ్ర ప్రకంపాలకు గురై...అది మరుపురాని అనుభవం.

అప్పటికే చాలా సమయం గడిచిపోయింది చీకట్లు పూర్తిగా ముసురుకున్నాయ్.

ఇందుమతి నిశ్శబ్దంగా అక్కణ్ణుంచి లేచి ముందుకు నడిచింది

ఆకాశం వేపు చూస్తుండిపోయాడు చలపతి

ఆ తర్వాత మరికొన్ని రోజులవరకూ చలపతి ఆమెకు కన్పించలేదు ఈమధ్య కాలంలో ఆమె మూడు సార్లు అతని గురించి వాకబు చేసింది, అతడు ఎక్కడికి వెళ్ళిందీ-ఎవరూ చెప్పలేక పోయారు

ఎక్కడికి వెళ్ళిపోయాడు అతను? తను యిక్కడవున్నానని తెల్సికూడా అతడు కనిపించక పోయాడంటే...ఎందుకు చలపతి తనకి దూరమైపోతున్నాడు?

ఇందుమతి ఆలోచిస్తోంది

అతడు యింకా తనని ప్రేమిస్తున్నాడా—? ప్రేమిస్తున్నట్లే వున్నాడు - అయితే తనని తప్పించుకొని ఎందుకు తిరుగుతున్నాడు? అప్పట్లో తనని వదిలి ఒక్కరోజు కూడా వుండేవాడు కాదు.

ఇదివరకున్న ఆకర్షణ - ఇప్పుడు తనలో లేదా—?

ఆకర్షణలోంచే ప్రేమ పుడుతుందా—?

ఓ సాయంత్రపు వేళ-గుడికి వెళ్తే-అక్కడ కన్పించాడు చలపతి

"నీకోసమే ఎదురుచూస్తున్నాను" నవ్వుతూ అన్నాడు.

ఆమె కన్నులు ఆనందంతో మెరిశాయి హృదయం నిండా వుత్సాహ తరంగాలు వ్యాపించాయి. ఆమె మౌనంగా కోనేటివేపు నడిచింది.

ఈ కలయికలో ఏదో అనుభూతి వుంది ఈ నిరీక్షణలో ఏదో సుఖం వుంది ఈ వెతలలో ఏదో తపన వుంది.

"ఇన్ని రోజులు ఎక్కడికి పోయావ్?"

"మనవాళ్ళింటి దగ్గరకు"

"అదెక్కడుంది?"

"కావాలనుకున్న వారికి ఎక్కడైనా దొరుకుతుంది"

"అది నాక్కూడా కావాలి"

చలపతి నిశ్శబ్దంగా ఆమె కళ్ళలోకి చూశాడు

ఒకనాడు తనను కవ్వించిన కన్నులేనా ఇవి? ఏవీ ఆనాటి మెరుపులు? వలపు వత్తిడితో తనను తడిపేసిన ఆనందభాష్పకణాలు కన్పించవేం? హృదయపు లోతుల్లో ఏదో కదలిక అతన్ని కుదిపేస్తూ...

"నీవుకూడా నాకు దూరంగా వెళ్ళిపోతే—ఇక్కడ నన్ను ఆ రీతిలో పలకరించేవాళ్ళు ఎవరు వున్నారు?" దీనంగా అందామె.

"మీ యింట్లో మీవాళ్ళందరూ వున్నారుగా! వాళ్ళకంటే నేను సన్నిహితుడ్ని కాను ఇందూ!"

విచారంతో ఆమె కన్నులు చూశాయ్.

"నీకు నేను పరాయివాడ్ని. అందుకే నన్ను దూరం చేసుకున్నావ్ ప్రేమంటే ఏమిటో తెల్సిన హృదయానికే ప్రేమ విలువ తెలుస్తుంది. కఠిన శిలను ప్రేమిస్తే...అది ప్రేమతో కరగదు చలన రాహిత్యంతో చివరకు విషాదాన్నే మిగుల్చుతుంది" అనేసి, చలపతి వేగంగా అక్కణ్ణుంచి వెళ్ళిపోయాడు

ఆమె స్థంభించిపోయింది చాలా సేపటివరకూ అక్కడే కూర్చుండిపోయింది భోరున ఏడ్వాలని అనిపించినా కన్నుల్లోంచి ఒక్క అశ్రువూ జారి పడలేదు.

రోజులు గడిచిపోతున్నాయి

చలపతి అప్పుడప్పుడూ వచ్చి ఇందుమతిని పలకరించి పోతున్నాడు. అతడు పలకరించిన సమయాల్లో ఆమెలో ఆనందం చెప్పనలవి కానిది.

ఓసారి ఇందుమతి చెల్లెలు అంది "చలపతి ఇదివరకటి మనిషి కాదు రోజులతరబడి క్లబ్బుల్లో తాగుతూ, పేకాడుతూ...వ్యక్తిగా అతడు చాలా దిగజారిపోయాడు. బయట ప్రపంచంలో ఎందరో ఆడవాళ్ళతో అతనికి సంబంధాలు వున్నాయ్. అతడు ఎందుకలా మారిపోయాడో ఎవరికీ తెలీదు"


ఇందుమతి గుండెలు మండిపోయాయ్ అంతరాంతరాళాల్లోంచి కోపాగ్ని ఉవ్వెత్తున వుద్భవించింది

మరో రెండు రోజుల తర్వాత.

"నీతో కొన్ని ముఖ్యమైన విషయాలు మాట్లాడాలి ఇందూ" అన్నాడు

వాళ్ళిద్దరూ కోనేటిదగ్గర కూర్చొనున్నారు.

వేళాకోళం -రామకృష్ణ



ఆకాశంలో పక్షులు గుంపులుగా ఎగురుతున్నాయి మందంగా చల్లగాలులు వీస్తున్నాయి గుడిలో భక్తుల సందడి ఎక్కువగావుంది.

చేతిలోవున్న రాయిని కోనేటిలోకి విసిరింది ఇందుమతి.

అంతవరకూ ప్రశాంతంగావున్న నీరు-ఒక్కసారిగా అలలు అలలుగా చెదిరిపోయింది.

ప్రస్తుతం-ఇందుమతి మనసు అలాగేవుంది

"నీవు మళ్ళీ పెళ్ళిచేసుకొనే వుద్దేశం వుందా?"

"ఊహుం ... ఇప్పట్లో చెప్పలేను" ఎటో చూస్తూ అంది.

"ఇందూ...ఇప్పటికైనా మించిపోయిందిలేదు నీ జీవితం యింకా మిగిలివుంది. నీవు అంగీకరిస్తే నిన్ను పెళ్ళిచేసుకుంటాను నేను"

ఇందుమతి మౌనంగా వుండిపోయింది.

"నీమంచి సమాధానం కావాలి ఇందూ"

"లేదు-నిన్ను పెళ్ళిచేసుకోవాలనే వూహే నాలో లేదు చలపతి"

"ప్రేమ-అనే స్పందనకోసం కాలాన్ని-జీవితాన్ని వృధాపర్చుకున్నాను ఇందూ! ఇకపై ఏదీ వృధాచేసే అవసరం నాకులేదు నీ అమూల్యమైన అభిప్రాయానికి నా అభినందనలు. జీవితంలో మళ్ళా ఎన్నడైనా మనం ఎదురైతే మౌనంగానే మాట్లాడుకుందాం వస్తా" చలపతి భారంగా అక్కణ్ణుంచి కదిలిపోయాడు.

వెళ్ళిపోతున్న అతనివేపు నిర్లిప్తంగా చూస్తుండిపోయిందామె. ఆమె గుండెల్లో శూన్యంతప్ప-ఇప్పుడు మరేంలేదు కాని. ఎక్కడో చలపతి రూపం అస్పష్టంగా గోచరిస్తోంది.

మరో నెలరోజులు గడచిపోయుంటాయి

ఓరోజు అర్ధరాత్రివేళ-

దూరంగావున్న గుడిలో మంగళవాయిద్యాలు వినబడుతుంటే నిద్రపట్టని ఇందుమతి అశాంతిగా మంచంపై పొర్లుతోంది

మరికొద్దిసేపట్లో చలపతికి పెళ్ళయిపోతుంది.

ఇందుమతి గుండెలెందుకో పగిలిపోతున్నాయి.

చలపతి తనకి దూరమైపోతున్నాడు.

ఆ భావం ఇందుమతిలో బాధను పెంచేస్తోంది.

మనసు పొరల్లో వేదన పలికివచ్చి- గుండెలు బరువెక్కి- హృదయం నిండా చిక్కని విషాదం అలుముకొని-

ఇందుమతి తట్టుకోలేకపోతోంది ఆ వత్తిళ్ళని.

మంచం మీద కూర్చుని.

మొదట చిన్నగా పొర్లుకొచ్చిన దుఃఖం. ఆపైపెద్దగా ఇందుమతి ఆ అర్ధరాత్రి బిగ్గరగా ఏడుస్తోంది



## పాకెట్ మనీ

"డియర్ రవీ! నాకు పాకెట్ మనీ పంపవూ" అని రాసుంది తలం స్నేహితుడు రవికి రమ

తిరుగు టపాలో ఆమెకు ఓ పార్సిల్ వచ్చింది. తెరిచి చూస్తే ఒక పాకెట్ వుంది. కూడా ఉత్తరంలో 'రమా! ప్రస్తుతం నా దగ్గర పాకెట్ మాత్రం వుంది మనీ తర్వాత పంపుతాను" అని వుంది.

-పి. ఆంజనేయులు (శింగనమల)

కొన్ని నిమిషాల్లో - ఇంటిల్లిపాది ఆమె గది ముందుకు కదిలివచ్చారు ఏ ఒక్కరికీ- ఆమె ఏడుపుకి కారణం ఏమిటో బోధపడలేదు

ఎందరు ఓదార్చినా ఆమె ఏడుపు ఆగడంలేదు

"బహుశా! చనిపోయిన మొగుడు గుర్తొచ్చాడేమో" ఇందుమతి చెల్లెలు తల్లితో అంటోంది.

దూరంగా గుడిలో పెళ్ళి మంత్రాలు వాయిద్యాలు వినబడుతూనే వున్నాయి




రు. 40,000 విలువచేసే బహుమతులు గెలవండి
ఏవన్ మిక్సర్-గ్రైండర్ క్విజ్ పోటీ

1వ బహుమతి టి.వి. లేదా రూ. 2,500/-నగదు.
2వ బహుమతి టేప్ రికార్డర్ లేదా రూ. 1000/-నగదు.
3వ బహుమతి 100 ఏవన్ బహు ఉపయోగకారి కిచెన్ మెషీన్లపై 240/-ల తగ్గింపు రేటుపైన లేదా 2 బ్యాండ్ ట్రాన్సిస్టర్ రు. 165/-
ఇది అమ్మకాల ప్రోత్సాహక పథకం. భారత దేశమంతటా మా ఏవన్ మిక్సర్‌ని ప్రజాదరణ పొందేట్టు చేయడమే దీని ధ్యేయం.

ఈ క్రింది మూడు లైనులలో మేము పదకొండు నుండి 19 వరకు అంకెలను ఎటునుంచి కూడినా మొత్తం వచ్చేటట్టుగా ఉపయోగించాము.

| | | |
|---|---|---|
| పద్నాలుగు | పదిహేడు | పదహారు |
| పందొమ్మిది | పదిహేను | పదకొండు |
| పన్నెండు | పదమూడు | పద్దెనిమిది |

పూరు చేయవలసినది :-
అదే విధంగా మీరు పన్నెండు నుంచి ఇరవై వరకు అంకెలను మూడు లైనులలో. ఎటువైపు నుంచి కూడినా పదే వచ్చేటట్టు ఉపయోగించవచ్చును. ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించాలి.



SHAKTI TRADERS (T.G.)
Post Box No. 1296, Delhi-6